# నీతి - నిజాయితీ!

రచన :
శ్రీ కె. అంజయ్య.

(గతసంచిక తరువాయి)

అయినా వీళ్ళకు అంతమంచి సమ్బుద్ధి లెక్కచేడేటివాయంట. ఇక ఇది విప్లవము, విప్లవమని అరిచే రాఘువులు గాడిదంటామా, వాడు అరిచే కుక్కయే కాని కరిచేకుక్క కాదామె. తాను ఫోన్ చేయగానే వస్తానన్న రాజశేకరం రాకపోగా ఆయన చేసిన పనా ఇది అని అంటే ఆయనట్లాంటి వాడు కాదే మరి? అని ఒకవైపు ఆలోచనా తరంగాలలో సతమతమౌతూ, ఆలోచనలకు లోచనాలందక; ఇంకొకవైపు తన అక్రమ వ్యాపారము పట్టు బడడంతో తికమక చెందుతున్న వెంకట్రావు, వారడిగిన ప్రశ్నలకు అందీ అందని జవాబు లిస్తున్నాడు. సరియైన జవాబు లందక పోవడంతో ఇన్స్పెక్టరుకు చిర్రెత్తుకొచ్చింది.

మిస్టర్ 204...మీరంతా ఇల్లు ఎక్కడా విడిచిపెట్టకుండా చెక్ చేయండి. మిస్టర్ వెంకట్రావు మీ ఇల్లు చెక్ చేయడానికి కావలసిన సెర్చ్ వారంట్ ఇదిగో, దీనిపై సంతకము చేయండి, అని పత్రములపై సంతకము వద్దిరా తీసుకున్నాడు, నిజంగా అపర సత్య సంధుడిలా మెలగాలని ప్రతిజ్ఞ పూని ఉద్యోగములో చేరిన ఇన్స్పెక్టరు జయంత్.

వచ్చేసిన పెద్దలకు టీ లందించి మెల్లగా లాంచనాలు (లంచము) అందించి పంపిద్దాము ఎప్పటివలె అని తలపోస్తున్న వెంకట్రావు, బ్లాక్ మార్కెటీరుకు ఇన్స్పెక్టరు వాడిన కరకైన మాటలు గుండెలు జలదరింపచేసాయి. ఇలా ఇంతకుముందు అనుదెంచిన వారెవరూ మాటా డకపోవడాన ఇక తన వ్యాపారానికి, తనకు రోజులు దగ్గర పడ్డాయనుకున్నాడు.

పోలీసు జీపు అరుదెంచిందని వినగానే జరిగే సంఘటనలను తిలకించుటకే వెంచిన జనులు అబ్బా! నేడు వీడి అర్థాంతరపు సిరిపోకడ దిగ మాంరిరా అని ఇంతకుముందు లోపల్లోపల తిట్టుకునే వారు పైనే తిట్టుకున్నారు. అసూయా ద్వేషులు లోపల్లోపలే ఇది తిలకించి ఆనంది స్తున్నారు.

లంచము గైకొని 'కేసు పుటప్' చేయు టకు మిగిలిన అధికారులందరు చాటుకు మాటుకు తలలూపినా, ఎంత మొత్తాన్ని అందించుటకు ప్రయత్నించినా అందుకోక పోగా లంచ మిచ్చు టకు ప్రయత్నించావని, ప్రోత్సహించావని కేసు పెట్టి కొట్లోకి (జైలుకు) నెట్టిస్తానని మాట్లా డడంతో ఏమీ చేయలేని అసహాయ స్థితిలో మారు మాటాడకుండా నోరు మూసుకున్నాడు వెంకట్రావు.

ఖచ్చితంగా పరీక్షకు నిలబడి 'చెక్' చేసి లక్షన్నరరూపాయల ధాన్యమునే కాక ఇంటిలో లెక్కకురాని రూపాయలు 25,000 నగదు దొరకడంతో, నగదు ఇన్కంటాక్సువాళ్ళను పిలిపించి వారికా కేసు నప్పగించి తన ఉద్యోగ ధర్మాన్నే కాక, పౌర ధర్మాన్ని కూడా నిలబెట్టి కర్కశుడనిపించుకున్నాడు ఇన్స్పెక్టరు. ఇంకేం చేయుటకు చేయాడక చేతులకు

బేడీలు పడనున్నాయని గ్రహించిన వెంకటరావు చూపిన ఆశలన్నీ అడియాసలయిపోగా ఇక ఇలా కాదు బెయిలుపై విడుదల నొందగానే ఎలక్షనులలో తన సహాయముతో గెలుపొందిన రాజకీయ నాయకుల సహాయము పొంది తానిందులో నెగ్గుకు రావాలని తలంచి కొద్దిగా ధైర్యాన్ని పొందాడు.

ఈ సంఘటన జరిగిన కొన్ని రోజులకే బ్లాక్ మార్కెటీరు వెంకటరావు పట్టివేత పెద్దగా హెడ్ లైన్సులో అచ్చునకపోయినా, ముత్యాల్లాంటి అక్షరాలతో వెలువడి బ్లాక్ మార్కెట్ల అక్రమ వ్యాపారస్తుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది.

ఇది వెలువడిన కొద్దిరోజులకే అదే పేపర్లో రాక్షసిగుళ్లలా అగుపించిన అక్షరాలు (వార్త) అందరినీ ఆశ్చర్య చకితుల గావించింది. "లంచం పుచ్చుకున్న నేరానికి ఇన్‌స్పెక్టరు జయంత్ ఊస్ట్ చేయబడినాడు."

ఎల్లప్పుడూ...




REGD. NO. 300188

"ఎమరాల్డ్" బనియన్లనే వుపయోగించండి.

ఇది ఏమీ నేరము చేయని జయంతుకు వేయబడ్డ శిక్ష యని నామది ఘోషించినా ఏమీ చేయలేని అసహాయ స్థితి, సాక్ష్యాలన్నీ డబ్బు కమ్ముడు పోయాయిమరి.

(ఇంతకూ వెంకటరావు సంగతి పోలీసువారి కెలా తెలిసిందంటారా! అది టెలిఫోన్ ఆఫీస్ వారి ప్రమత్తతవల్ల ఇన్‌స్పెక్టరు చాకచక్యమువల్ల.)



*

జె. జి. ఫిలింస్ వారి "పుణ్యంకొద్ది పురుషుడు"లో జయంతి, సుశీలానాయుడు.

*